# Visit of Minister of Petroleum and Natural Gas to Kuwait

October 11, 2020

# పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ మంత్రి కువైట్ పర్యటన

అక్టోబర్ 11, 2020

స్టేట్ ఆఫ్ కువైట్ మాజీ అమీర్ గౌరవనీయ షేక్ సాబాహ్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సాబాహ్ మరణంపై కువైట్ నాయకత్వానికి భారత ప్రభుత్వం తరఫున సంతాపం వ్యక్తం చేయడం కోసం పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అక్టోబర్ 11-12 తేదీల్లో కువైట్‌లో పర్యటించనున్నారు. గౌరవనీయ భారత రాష్ట్రపతి మరియు ప్రధాన మంత్రి లేఖలను కువైట్ నాయకత్వానికి మంత్రి అందజేయనున్నారు.

స్టేట్ ఆఫ్ కువైట్‌కు నూతన అమీర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న గౌరవనీయ షేక్ నవాఫ్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సాబాహ్ మరియు యువరాజు (క్రౌన్ ప్రిన్స్)గా బాధ్యతలు చేపడుతున్న గౌరవనీయ షేక్ మిషాల్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సాబాహ్‌లకు భారత్ తరఫున శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అభినందనలను కూడా తెలియజేయనున్నారు.

స్టేట్ ఆఫ్ కువైట్ మాజీ అమీర్ గౌరవనీయ షేక్ సాబాహ్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సాబాహ్ 29 సెప్టెంబర్ 2020న తుది శ్వాస విడిచారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎస్. జైశంకర్ 1 అక్టోబర్ 2020న న్యూఢిల్లీలోని కువైట్ రాయబార కార్యాలయాన్ని సందర్శించి భారత్ తరఫున సంతాపం వ్యక్తం చేశారు. 4 అక్టోబర్ 2020 తేదీని భారత్ జాతీయ సంతాప దినంగా పాటించింది.

దివంగత అమీర్ నాయకత్వంలో భారత్ మరియు కువైట్‌లు ఆత్మీయ, స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించాయి. ఇరు దేశాల పరస్పర ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక కార్యక్రమాలకు మార్గనిర్దేశం మరియు బలోపేతం చేయడంలో ఆయన భారత్‌కు నిజమైన మిత్రుడిగా అలాగే శ్రేయోభిలాషిగా వ్యవహరించారు. 10 లక్షల మందికి పైగా భారతీయులు కువైట్‌లో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉభయ దేశాలు విభిన్న రంగాల్లో తమ చరిత్రాత్మక సంబంధాల ప్రస్థానాన్ని కొనసాగించనున్నాయి అలాగే కోవిడ్-19 సందర్భంగా కూడా ఉభయ దేశాలు సన్నిహితంగా సహకరించుకున్నాయి.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 11, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.